# ఇంటింటికీ గులాబీ దండు

- దుబ్బాకలో బీఆర్ఎస్ ప్రచార జోరు
- కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి



కారు గుర్తుకు ఓటు వేయాలని బీడీ కార్మికులను కోరుతున్న చైర్‌పర్సన్ వనిత, కౌన్సిలర్లు



లచ్చపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, ఇన్‌చార్జి నగేశ్, పార్టీ శ్రేణులు

దుబ్బాక టౌన్, నవంబర్ 7: దుబ్బాక నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి కోరారు. మంగళవారం దుబ్బాక పట్టణంలోని వార్డులతోపాటు లచ్చపేట వార్డుల్లో పార్టీ మున్సిపల్ శాఖ ఎన్నికల ఇన్‌చార్జి నగేశ్, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి, చైర్‌పర్సన్ వనిత, కౌన్సిలర్ నందాల శ్రీజాశ్రీకాంత్, కూరపాటి బంగారయ్య, బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పాల్గొన్న చైర్‌పర్సన్ వనిత మాట్లాడుతూ.. దుబ్బాక మూడేండ్లుగా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. మరోసారి ప్రతిపక్షాల మాటలకు మోసపోయి నియోజకవర్గ అభివృద్ధిని కాలరాసుకోవద్దన్నారు. 15వ వార్డులో కౌన్సిలర్ పల్లె రామస్వామిగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధ్యక్షుడు వంశీ, నాయకులు వడ్లకొండ శ్రీధర్, ఎర్రగుంట ప్రసాద్, బండిరాజు, భూపాల్, శ్రీకాంత్, బట్టు ఎల్లం, ఆకుల దేవేందర్, సలీం, రాజశేఖర్, గోనె మధు, అంకం దుబ్బయ్య, పండు, భగవాన్, కొట్టె ఇందిర, శ్రీరాం సంగీత, భాగ్యలక్ష్మి, అనూరాధ, బీఆర్ఎస్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## ప్రజా సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

మర్కూక్, నవంబర్ 7: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ ఆయన గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువత బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్య మవుతుందని తెలిపారు. బీఆర్ఎస్ భారీ మెజార్టీ సాధించేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో మర్కూక్ మండలం నుంచి సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ అందించాలని కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో స్వామి, బోయిని బాలకృష్ణ, రాజు, బాబు, తదితరులు ఉన్నారు.

## కేసీఆర్‌తోనే ఎరుకల అభివృద్ధి



మాట్లాడుతున్న ఎరుకల సంఘం వ్యవస్థాపకుడు కుర్ర సత్యనారాయణ

గజ్వేల్‌అర్బన్, నవంబర్7: సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన అందించారని, ఏండ్ల తరబడి పరాయిపాలనలో వెనుకబాటుకు గురైన ఎరుకలను గుర్తించినది సీఎం కేసీఆరేనని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఎరుకల సంఘం వ్యవస్థాపకుడు కుర్ర సత్యనారాయణ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో జరిగిన ఎరుకల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల బాగోగులు చూస్తున్న కేసీఆరే మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షించారు. పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న 50వేల కుటుంబాలకు ఎరుకల ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా రూ.60కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్మ డైరెక్టర్, కూరాకుల సాయి, దుబ్బాక 1వ వార్డు కౌన్సిలర్ రజిత, గజ్వేల్ ఏఎంసీ డైరెక్టర్ శీలసారం ప్రవీణ్, మండలాధ్యక్షుడు వెంకటసాయి పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 7: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాలను పాటిస్తూ నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి డీజీపీ అంజనీకుమార్, ఎన్నికల పరిశీలకులు, ఇతర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ.. నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన ఈవీఎం యంత్రాల సర్దుబాటు చేయాల్సి ఉంటుందని.. అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు అందించడం జరుగుతుందన్నారు. నవంబర్ 18న రెండో దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలన్నారు. జిల్లాలో నోడల్ అధికారని నియమించి రోజూ స్లిప్పుల పంపిణీపై సమీక్ష నిర్వహించాలన్నారు.

# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



లింగారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అహ్మద్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

రాయపోల్, నవంబర్ 7: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో పేదలకు భరోసాగా నిలుస్తున్నాయని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఆశ్వీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మామడి మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ, జడ్పీటీసీ యాదగిరి అన్నారు. మంళవారం మండంలోని పెద్దారెపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మెజార్టీ కోసం ఇంటింటా ప్రచారం ఉధృతం చేసినట్లు చెప్పారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజల నుంచి బీఆర్ఎస్ ప్రచారానికి అపూర్వ స్పందన వస్తున్నదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే ఉన్న సంక్షేమ పథకాలు పోతాయన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రేకుల నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా మహిళా విభాగం నాయకురాలు బాల్‌లక్ష్మి, ఉమ్మడి మండల ఏఎంసీ మాజీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్, సర్పంచ్ కరుణాకర్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ దుర్గం మల్లాగౌడ్, నాయకులు ఇప్ప దయాకర్, రాయిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీలను భూస్థాపితం చేయాలి**

రాయపోల్, నవంబర్ 7: కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే గ్రామలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని బీఆర్ఎస్ ఉమ్మడి మండల సీనియర్ నాయకుడు దారా సత్యనారాయణ అన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి దౌల్తాబాద్ మండలంలోని అహ్మద్‌నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మోజర్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు పాషా, మస్తాన్, పఠాన్, షఫీ, జాని, సల్మాన్, అమీర్, అలీ, షబ్బీర్, ఖాజా, బాబా, సాధిక్ పాల్గొన్నారు.

# కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం ఖాయం

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి), నవంబర్ 7: ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ అక్బర్‌పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, పార్టీ సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బోయ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఖాజీపూర్, రుద్రారం గ్రామాల్లో ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు దోహదం చేస్తాయన్నారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పెర్క మమతామాధవ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలమల్లేశం గౌడ్, మాజీ ఎంపీపీ పంజాల కవితాశ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ భాగ్యలక్ష్మీచిరంజీవి, ఉపసర్పంచ్ ప్రభాకర్, నాయకులు మురళి, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్ రావు, పరశురాములు పాల్గొన్నారు.



ఖాజీపూర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు